ప్రజాశక్తి
శుక్రవారం 22 డిసెంబర్ 2023 8 పేజీలు
గుంటూరు పల్నాడు





పాంచి ఉన్న నీటి ఎద్దడి



- పులిచింతలలో 15 టిఎంసిలకు తగ్గిన నిల్వ
- సాగర్‌లో 154 అడుగులకు నీటి మట్టం
- మళ్లీ ప్రారంభం కానున్న సాగునీటి కష్టాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

నాగార్జున సాగర్, పులిచింతల జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా పడిపోతున్నాయి. ఈఏడాది జులై నుంచి ఇప్పటి వరకు ఎగువ నుంచి వరద ప్రవాహం రాకపోవడం వల్ల నీటి నిల్వలు గణనీయంగా తగ్గుతూ వస్తున్నాయి. పులిచింతల జలాశయంలో గరిష్ట నీటి నిల్వ 45.77 టిఎంసిలు కాగా గురువారం సాయంత్రం 15.31 టిఎంసిల నీటి నిల్వ ఉంది. ఈ ఏడాది గరిష్టంగా 35 టిఎంసీల వద్దనిల్వ ఉండగా డెల్టాలోని పంటలకు దాదాపు 20 టిఎంసిల నీటిని వినియోగించారు. రబీలో డెల్టాలో మొక్కజొన్న, జొన్న సాగుకు నీరు ఇవ్వలేమని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఇటీవల తుపాను ప్రభావంతో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో రైతులు ఈ పంటలను సాగు చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. పంట చేతికి వచ్చే ముందు ఎదుగుదల కోసం చివరిలో నీటి ఎద్దడి ఏర్పడితే అనివార్యంగా కాల్వలకు నీరు విడుదల చేయాలని డిమాండ్ వచ్చే అవకాశం లేకపోలేదు. జనవరి నెలాఖరుకు సాగర్ జలాశయంలో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీకి చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేగాక ఉమ్మడి జిల్లాలో 1.70 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. మిర్చికి ఇంకా కనీసం రెండు తడులు అవసరం ఉంది. ఇటీవల వచ్చిన తుపాను వల్ల కొంత వరకు నీటి ఎద్దడి తగ్గింది. తుపాను తరువాత మళ్లీ వర్షం లేదు. జనవరి మొదటి వారంలో కనీసం ఒక తడికి నీరు అవసరం అవుతుందని రైతులు చెబుతున్నారు.

గత నెల 30న సాగర్ డ్యామ్‌పైకి పోలీసులను పంపి సగం వరకు క్రస్ట్ గేట్లను ప్రభుత్వం తన అధీనంలోకి తీసుకుని భారీ హడావుడి చేసింది. కేవలం మూడు రోజుల వ్యవధిలో 9 వేల క్యూసెక్కులు మాత్రమే నీటిని తాగునీటి అవసరాల కోసం తీసుకున్నా ఉపయోగం లేకుండాపోయింది. మళ్లీ నీటి అవసరాల కోసం ఇంత వరకు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు విజ్ఞాపన పంపలేదని తెలిసింది. ప్రస్తుతం ఎండ తీవ్రత లేకపోవడం, వాతావరణం చల్లగా ఉండటం, ఇటీవల తుపాను వల్ల కురిసిన వర్షాలతో నీటి ఎద్దడి కొంత మేరకు తగ్గినా జనవరి రెండో వారం కల్లా నీటి సమస్య ▶ 2లో



తాడేపల్లి మండలంలో వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

5లో

మిచౌంగ్ నష్టపరిహారం కోసం వినతులు



8లో

సృజనకు పదును.. ప్రదర్శనలతో అచ్చెరువు..

ప్రారంభమైన బాలోత్సవం - ఆకట్టుకున్న నమూనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

జీతాలివ్వకుండా ఇబ్బందులు పెట్టొద్దు

రెండో రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం 2వ రోజుకు చేరుకుంది. ఏంజెల్ టాకీస్ వద్ద గల ధర్నా చౌక్ సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ సత్తెనపల్లి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.విష్ణుమూర్తి, ఎ.రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని,



పీఆర్సీ అమలు చేయకుండా నెల తరబడి వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులు పెట్టడం సరికాదని అన్నారు. మినిమం టైం స్కేల్‌పై జీవోలిచ్చినా అమలు చేయడం లేదన్నారు. ఉద్యోగుల మధ్య విభేదాలు విభజన సృష్టించే విధానాలు అమలు చేస్తున్నారని, పాత వారికి వేతనాలు పెంచకుండా కొత్తగా నియమితులైన వారికి వేతనాలు పెంచుతున్నారని విమర్శించారు. ఫ్యాప్టో పల్నాడు జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్, పిఆర్‌టియు జిల్లా ▶ 2లో

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా



గుంటూరులో ట్యాబ్‌ల అందిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, తదితరులు

పేద పిల్లల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి విద్యారంగంలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే షేక్.మహమ్మద్ ముస్తఫా అన్నారు. గురువారం స్థానిక పాత బస్‌స్టాండ్ వద్ద గల పరీక్షా భవన్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే ముస్తఫా, ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఎం.సుచరిత, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి ▶ 2లో

కళ్లంలోని ధాన్యం బస్తాల అపహరణ

ప్రజాశక్తి - తెనాలి

ఒకవైపు తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిని రైతులు అల్లాడుతుంటే, మరోవైపు చేతికందిన పంటలను దొంగలు అపహరిస్తున్నారు. మండలంలోని నేలపాడుకు చెందిన రైతు శంకరరావు ఐదెకరాల భూమి సాగు చేస్తున్నారు. దానిలో దిగుబడిగా వచ్చిన 206 బస్తాల ధాన్యాన్ని బస్తాలకెత్తి బుధవారం రాత్రి కళ్లంలో ఉంచారు. గురువారం ఉదయం వచ్చి చూసేసరికి బస్తాలలో వ్యత్యాసం కనిపించింది. 36 బస్తాలు ఒక కూటుగా ఉంచగా దానిలో 21 బస్తాలు, 170 బస్తాలు ఒక కూటుగా ఉంచగా దానిలో 24 బస్తాలు, మొత్తం 45 బస్తాలు అపహరణకు గురైనట్లు బాధిత రైతు గుర్తించారు. దుండగులు అర్ధరాత్రి వేళ ట్రాక్టర్‌లో వచ్చి బస్తాలను దొంగిలించినట్లు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలిని రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు పరిశీలించి విచారణ చేపట్టారు. పోలీసులు మాత్రం 30 బస్తాలు అపహరణకు గురయ్యాయని, కేసు నమోదు చేసి అనుమానితులను విచారిస్తున్నామని చెప్పారు.

విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలి

పలుచోట్ల నిరసనలు, తహాశీల్దార్లకు వినతులు 4లో

మా చెవిలో మళ్లీ పూలు పెట్టొద్దు..!

ప్రభుత్వ తీరుపై అంగన్వాడీల ఆగ్రహం - 10వ రోజుకు సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక దీక్ష గురువారంతో 10వ రోజుకు చెరుకుంది. రోజురోజుకూ సమ్మె ఉధృతం అవుతుంది. గుంటూరు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె శిబిరానికి అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం గేటు ఎదుట మానవ హారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ధర్నా చౌక్ వద్ద సమ్మె శిబిరం కొనసాగుతుంగా చెవిలో పూలతో అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు సమ్మె శిబిరంలో సిఐటియు నగర పశ్చిమ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అంగన్‌వాడీల సమ్మె పట్ల అనుచితంగా మాట్లాడటం తగదన్నారు. అంగన్‌వాడీలు టీచర్లు కాదని, కార్యకర్తలని, కాన్వెంట్ టీచర్ల కంటే ఎక్కువ వేతనం ఇస్తున్నామని చెప్పటం సరికాదన్నారు.



నరసరావుపేటలో చెవిలో పువ్వుతో నిరసన

అంగన్‌వాడీలు పిల్లలకు చదువు చెప్పటంతోపాటు, వారి ఆలనా పాలనా చూడటం, గర్భిణులు, బాలింతలకు ఆహారం ▶ 2లో



గుంటూరులో మానవహారం



పెరంబదూర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై చలపతిలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో పిసిజి గ్లోబల్ టెక్నాలజీస్ సిఇఒ శ్రీస్వామి శ్రీపెరంబదూర్ వారిచే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.టెక్ విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని, కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను విరివిగా వినియోగించుకోవటం వల్ల మనకు సమయం కలిసి వస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ మేధస్సును పెంచుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ ఇటువంటి ఉపయోగపడే కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని చెప్పారు.

రూ.10 నోట్ల కొరతపై ఎస్బీఐలో వినతిపత్రం

ప్రజాశక్తి తెనాలి

మార్కెట్లో రూ.10 నోట్ల కొరత విరివిగా ఉందని, కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణ పరిసర ప్రాంత అభివద్ధి సంఘం ఆధ్వర్యంలో గురువారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచ్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సంఘ కార్యాలయంలో అధ్యక్షులు దరిశి శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ పది రూపాయల నోటు అందుబాటులో లేదన్నారు. పూర్తిగా చినిగిపోయిన నోట్లు పాతవి మాత్రమే అక్కడక్కడ ఉన్నాయని, వ్యాపారులు కూడా చిల్లర విషయంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. మరోవైపు పది రూపాయల కాయిన్ ను ఎక్కడా తీసుకోకపోవడంతో అది చెల్లని నాణెంగా మిగిలిపోయిందన్నారు. బ్యాంకులలో కూడా ఈ నోట్లు లభ్యత లేని పరిస్థితి కనిపించిందన్నారు. ఇది తీవ్రమైన సమస్యగా భావించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ బ్యాంకులో వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో సంఘ సభ్యులు వి.పేరిరెడ్డి, ఆర్ఎస్ శంకరరావు, డివిఎల్ సోమయ్య శాస్త్రి, అబ్దుల్ ఆరిఫ్, కె అబ్రహం లింకన్, వి సతీష్, సిహెచ్ శివరామయ్య, రాజేష్, ఎన్ నారాయణ, ఆర్ శివకష్ణ, కె బాబు ప్రసాద్ పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై ఎంపి గల్లా ధ్వజం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఓట్ల ఇష్టానుసారంగా ఓట్ల తొలగింపు జరుగుతోందని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషన్‌లో మార్పులపై లోక్‌సభలో జరిగిన చర్చలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఓటర్ల జాబితా అక్రమాలు, దొంగ ఓట్ల వ్యవహారంపై ఆయన ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని కానీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించే విషయంలో ఈసి ఇచ్చిన ఆదేశాలను డిఆర్‌ఓలు, స్థానిక సిబ్బంది ఏమాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ఒత్తిడిడులకు లొంగి వారికి అనుకూలంగా జాబితాలో మార్పులు చేస్తున్నారని తెలిపారు. ఓటర్ల జాబితా నుంచి టిడిపి సానుభూతి పరులు, కార్యకర్తల ఓట్లు తొలగిస్తున్నారని ఈసికి ఫిర్యాదులు చేసినా చర్యలు లేవన్నారు. ఓటర్ల జాబితాలో లోపాలు ఉన్నాయంటే... కింది స్థాయి అధికారులపైకి నెపం నెట్టేసి ఉన్నతాధికారులు చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు.

ప్రశ్నించే తత్వం అభివృద్ధి చేసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు



విజేతలకు బహుమతులు అందచేస్తున్న జెవివి నాయకులు

విద్యార్థులు శాస్త్రీయ దృక్పదం, ప్రతి విషయాన్ని ప్రశ్నించే తత్వం కలిగి ఉండాలని జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఎండి. అక్బర్ అన్నారు. శాస్త్రీయంగా నిరూపణ అయిన విషయాలనే నమ్మాలన్నారు. గురువారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో గుంటూరు నగర స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహించారు. జెవివి జిల్లా అధ్యక్షులు టి.జాన్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర అధ్యక్షులు టి.ఆర్.రమేష్ మాట్లాడుతూ ప్రజల్లో సైన్స్ ఫలాలు తీసుకెళ్లాలని గత 35 సంవత్సరాలుగా జెవివి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జలగం రామారావు హైస్కూల్, కాసు శాయమ్మ హైస్కూల్, పట్టాభిపురం మున్సిపల్ హైస్కూల్, ప్రైవేటు పాఠశాలల విభాగంలో కొండవీడు పబ్లిక్ స్కూల్, సెయింట్ ఆన్స్ స్కూల్స్, కాటూరి పబ్లిక్ స్కూలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్, నగర ప్రధాన కార్యదర్శి ఇ.అనిల్‌కుమార్, బి.శంకర్‌సింగ్, యం.చిన్నయ్య, బి.ప్రతాప్‌సింగ్, ఇ.రాధ, సిహెచ్.సాంబశివరావు పర్యవేక్షించారు.

యువత భవిష్యత్తును నిర్వీర్యం : రామాంజనేయుడు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

యువత భవిష్యత్తును వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి బూర్ల రామాంజనేయులు విమర్శించారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ వివిధ వర్గాల పేద ప్రజలకు దాదాపు 120 స్కీములు అమలు చేసి ప్రయోజనం కల్పిస్తే వైసిపి అధికారంలోకి వచ్చాక ఈ పథకాలను రద్దు చేశారన్నారు. యువగళం ముగింపు సభ దిగ్విజయం కావడంతో వైసిపినేతల వెన్నులో చలి ప్రారంభమైందన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం జనసేనతో కూడిన ప్రజా ప్రభుత్వం మాత్రమే.. వైసిపి ప్రభుత్వం నామరూపాలు లేకుండా పోతుందన్నారు.

సామాజిక విజ్ఞాన కళాశాల ఆధ్వర్యంలో మిల్లెట్ వాకథాన్

ప్రజాశక్తి - తాడికొండ



ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ సామాజిక విజ్ఞాన కళాశాల నందు అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా విశ్వవిద్యాలయంలో వజ్రోత్సవ వేడుకలు సామాజిక విజ్ఞాన కళాశాలలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మిల్లెట్ వాకతాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి ఐఏఎస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తాను కూడా రైతు బిడ్డగా ఉండటం వలన చిరుధాన్యాలు ఆహారంలో చేర్చుకోవడం జరిగిందన్నారు పాతతరం వారు చిరుధాన్యాలను వాడేవారని ఈ తరం వారికి కూడా పరిచయం చేయాలని ఉద్దేశంతో ఈ వాకథాన్ నిర్వహించడం జరిగిందన్నారు. 16 సంవత్సరాల బాలికలకు ఐరన్ లోపం ఎక్కువగా ఉండటం వలన అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ చిరుధాన్యాలతో వండిన ఆహారం అందజేస్తున్నారని తెలిపారు. ప్రతి శాస్త్రవేత్త రైతుకు అందుబాటులో ఉండి చిరుధాన్యాల సాగుపై అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం మహిళా రైతులకు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముందుగా ఆంగ్రు ఆర్ ఏ ఆర్ ఎస్ లాం నుండి కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ వరకు వాకథాన్ నిర్వహించారు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ ఎల్ ప్రశాంతి, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కరుణాసాగర్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ సుబ్బిరామిరెడ్డి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం ఎన్ చైతన్య క్రాంతి పాల్గొన్నారు.

కౌలు రైతు కుటుంబానికి టిడిపి సాయం

ప్రజాశక్తి దుగ్గిరాల

మండలంలోని వీర్లపాలెం గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన కౌలురైతు నెమలి కంటి కిషోర్‌బాబు కుటుంబానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంపించిన రూ.50 వేలను ఆ పార్టీ నాయకులు గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. వైసిపి ప్రభుత్వం విధానాలే రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు టి.జానకిదేవి, జి.పిచ్చిరెడ్డి, కె.రాజశేఖర్‌రెడ్డి, శివయ్య, వాసిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ట్యాబ్‌లు అందిస్తున్న పల్నాడు కలెక్టర్, డిఇఒ

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

పురుషోత్తం, డిప్యూటీ మేయర్లు సజీలా, బాలవజ్రబాబు, డిఇఓ పి.శైలజ, గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు, ఏపిసి విజయలక్ష్మి విజయలక్ష్మీ పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ముస్తఫా మాట్లాడుతూ విద్యార్థులు ఈ ట్యాబ్‌లను ఉపయోగించేటప్పుడు తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. ఎమ్మెల్యే సుచరిత మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్దులకు రూ.33 వేల విలువ చేసే బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డిఇఒ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,407 మంది విద్యార్థులకు ఈ ఏడాది ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గతేడాది 64 జీబితో పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పుడు 11,12 తరగతుల కంటెంట్ కుడా లోడ్ చేసేలా మెమరీ కార్డు సామర్థ్యం 256 జీ.బికి పెంచి అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉర్దూ డిఐ ఎస్‌కె.ఎండి.ఖాసిం, ఎంఈఓలు నాగేంద్రమ్మ, వెంకటేశ్వరావు, డిసిఈబి సెక్రెటరీ లలితా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ట్యాబ్‌లను ఉపయోగించుకుని విద్యార్థులు రాణించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 2023 - 24 విద్యా సంవత్సరంలో ప్రతి ట్యాబ్ లోను ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్ సబ్జెక్టులతోపాటుగా సందేహాలను నివత్తి కోసము ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్స్టాల్ చేయబడింది అన్నారు. విద్యార్థులు సులభంగా విదేశీ భాష నేర్చుకునే విధంగా డ్యాలింగో యాప్ కూడా ఇనిస్టాల్ చేయబడిందని, అవాంఛనీయ సైట్లు నిరోధించే లక్ష్యంతో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా దీన్ని రూపొందించడం జరిగిందన్నారు.

పొంచి ఉన్న నీటి ఎద్దడి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. సాగర్‌లో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగానీటి నిల్వ గణనీయంగా తగ్గింది. నీటి నిల్వలు గరిష్ఠంగా 500 అడుగులకు చేరుకునే అవకాశం కన్పిస్తోంది. ప్రస్తుతం 153 టిఎంసిల నీటి నిల్వ ఉంది. గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసీలు కాగా సగానికి తగ్గిపోయింది. ప్రస్తుతం 522 అడుగుల వద్ద నీటి నిల్వ ఉన్నా ఈ నిల్వ క్రమంగా తగ్గే సూచనలు కన్పిస్తున్నాయి. దీంతో అటు సాగర్ ఆయకట్టులో మిర్చికి, డెల్టాలో జొన్న, మొక్కజొన్నకు నీటి ఎద్దడి అనివార్యంగా కన్పిస్తోంది. జనవరి తరువాత ఏప్రిల్‌లోపు రెండు విడతలుగా 10 టిఎంసీలు తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకునేందుకు అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో ఖరీఫ్‌లో సాగు చేసిన మిర్చికి, రబీలో సాగు చేసిన ఇతర పంటలకు నీటి సమస్యను ఎలా అధిగమిస్తారో వేచిచూడాల్సిందే.

మా చెవిలో మళ్లీ పూలు పెట్టొద్దు..!

(మొదటి పేజీ తరువాయి)

అందించటం వంటి రకరకాల సేవలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం బిల్లులు సకాలంలో చెల్లించకపోయినా ఎదురు పెట్టుబడులు పెట్టి సెంటర్లు నడుతుపున్నారని గుర్తించాన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి టి.రాధ అధ్యక్షతన జరిగిన సమ్మె శిబిరంలో బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జె.యోహాన్, జనతాదళ్ నాయకులు ఎన్.సాంబశివరావు, శ్రామిక జన సమాఖ్య విల్సన్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ ఐక్యంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చినవెంకాయమ్మ, నాయకులు శ్యామలా, వేదవతి, గోళ్ల మెర్సి, బాజీబి, పద్మ పాల్గొన్నారు.నరసరావుపేట సమ్మె శిబిరం నిరసనకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) సంఘీభావం తెలిపింది. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సిలార్ మసూద్ మాట్లాడారు. అంగన్వాడీ సెంటర్‌ల నిర్వహణ తమ వల్ల కాదంటున్నా సచివాలయ, గ్రామ రెవిన్యూ, వాలంటీర్ ఇతర సిబ్బంది ని ప్రభుత్వం బెదిరింపులకు గురిచేసి సెంటర్ తాళాలు తీసి తెరిపిస్తున్నారని మండిపడ్డారు. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన జీవో అంగన్వాడిలను మరింత ఆగ్రహావేశాలకు గురి చేసేలా ఉందన్నారు. నెలకు 2 సమావేశాలకు ఇచ్చే టిఏ, డిఏ లు తాజాగా జీవోలో కార్యకర్త సహాయకురాలకు ఒక సమావేశానికే ఇవ్వనున్నట్లు పేర్కొందన్నారు. 2017 నుంచి ఇవ్వాల్సిన టి.ఏ, డి.ఏలపై హామీ ఇవ్వలేదని మండిపడ్డారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరారపు సాల్మన్ మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇస్తున్న గౌరవ వేతనంతో కుటుంబాలు ఎలా పోషించుకోవాలని, పెరుగుతున్న ధరలకు తగినట్టుగా మెనూ ఛార్జీలు పెంచకుండా గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు పోషకాహారం ఎలా ఇవ్వాలని ప్రశ్నించారు. అంగన్వాడిలను భయపెట్టడానికి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా అంగన్వాడీల సమ్మెను కొనసాగించాలని, వారికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. తామూ పూర్తి మద్దతుగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నిర్మల, కవిత, ప్రసన్న, ఎఐటియుసి నాయకులు హెల్డా ప్లాన్స్, శోభారాణి, విజయలక్ష్మి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

జీతాలివ్వకుండా ఇబ్బందులు పెట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు కె.శ్యామ్ మోజేష్, జిల్లా నాయకులు షేక్ సత్తార్, సమగ్ర శిక్ష అభియాన్ ఏఎస్ ఓ,ఏపీఓ, ఏఎంఓ, ఏఎల్ఎస్ఓ, ఎడిలు, డీఈఓ కార్యాలయ ఎపిఓ జి దేవరత్నం, ఎస్టీయూ పల్నాడు జిల్లా నాయకులు రామిరెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీలిచ్చి ఇప్పుడు విస్మరించారని, ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని విమర్శించారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ నాయకులు పి.రామకృష్ణ, పి.సాంబశివరావు, షేక్ అబ్దుల్ సత్తార్, లింగయ్య, సుభాని, ఉద్యోగులు పాల్గొన్నారు.



శవపేటిక వద్ద సెల్యూట్ చేస్తున్న అధికారి, చిత్రంలో జవాన్ కుమారుడు

జవాన్ ఉదయ భాస్కర్ అంత్యక్రియలు



ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక కాసు బ్రహ్మ నంద రెడ్డి కాలనీ నందు సిఆర్పిఎఫ్ జవాన్ చిన్న పోతుల ఉదయభాస్కర్(39) అంత్య క్రియలు కుటుంబ సభ్యుల సమ క్షంలో సిఆర్పిఎఫ్ 39వ బెటాలియన్ నిర్వహించింది. ఈ సందర్భంగా 39వ బెటాలియన్ సిఆర్పిఎఫ్ ఎస్ ఐ రమేష్ కుమార్ పాండే మాట్లాడుఊ ఈ నెల 19వ తేదీన చిన్న పోతుల ఉదయ్ భాస్కర్ విధి నిర్వహణలో భాగంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దళితవాడ జిల్లాలో విధులు నిర్వహిస్తుండగా గుండెపోటు కు గురై కుప్పకూలిపోయాడని అన్నారు. దళితవాడలోని జిల్లాలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగానే ఉదయ భాస్కర్ మృతి చెందినట్లు చెప్పారు. ఈ మేరకు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రత్యేక వాహ నంలో పిడుగురాళ్లలోని కాసు బ్రహ్మానందరెడ్డి ఎస్టీ కాలనీలోని స్వగృహానికి తీసుకు వచ్చామని అన్నారు. అక్కడ నుండి అతని భౌతికకాయాన్ని భారీ ర్యాలీగా అంత్యక్రియల కోసం తరలించినట్లు చెప్పారు. 39 వ బెటాలియన్ కు చెందిన 11 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది మరో 9 మంది జవాన్లు హాజరై ఉదయ్ భాస్కర్ పార్థివదేహానికి సైనిక వందనం నిర్వహించారు. అనంతరం శవపేటికపై ఉన్న జాతీయ పతాకాన్ని గౌరవప్రదంగా ఉదయ భాస్కర్ కుమారుడికి అందజేశారు.

ఉదయ భాస్కర్ భౌతికకాయానికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నివాళులర్పించారు..అనంతరం సి ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ రమేష్ కుమార్ పాండేను అడిగి ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా, అక్కడ ఉన్న స్థానికులు శ్మశానంలో దహన సంస్కారాల కోసం భవనాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి



ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మండలం భైరవుని పాడు గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు మండలంలోని పశువేముల గ్రామానికి చెందిన పండ్ల శ్రీనివాసరావు 30 ద్విచక్రవాహనంపై మాచర్ల వైపు వస్తుండగా మాచర్ల నుండి నల్గొండ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం, రెండు ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి. ఆయా వాహనాలపై ఉన్న ఇద్దరు వ్యక్తులు సంఘటనా స్థలంలోనే మృతి చెందారు.

వృద్ధురాలు మృతి

రెంటచింతల మండలం జట్టిపాలెం నుండి మాచర్ల వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న వారిని కంభంపాడు వద్ద బస్సు ఢీకొనడంతో వెనుక కూర్చున్న వృద్ధురాలు మంగమ్మ (70) మృతి చెందింది. కంభంపాడు గ్రామం నుండి మాచర్ల వైపు వస్తున్న ఆటోను తెలుగుదేశం పార్టీ నాయకుల కాన్వాయ్ లోని ఒక వాహనం ఢీకొట్టింది. ఆటోలో ఉన్న అంగడి శ్రీనివాసరావు, అంగడి కోటమ్మ అంగడి బాలరాజులకు గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం ముగ్గురిని నరసరావుపేటకు తరలించారు.

కౌలురైతు మిర్చి పంట ధ్వంసం



ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

గుర్తుతెలియని వ్యక్తులు మిర్చిపంటను ధ్వంసం చేశారు. సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడు గ్రామంలో కౌలు రైతు కొల్లికొండ గోపి కి చెందిన మిర్చి పంటను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి ధ్వంసం చేశారు. సుమారు 10 సెంట్ల లో ఉన్న పంటను నాశనం చేశారు. బాదిత రైతు సత్తెనపల్లి రూరల్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. గోపి ఎకరం పొలాన్ని కౌలుకు తీసుకుని మిర్చి పంటను సాగు చేశాడు. కోత దశలో ఉన్న మిర్చి మొక్కలను తొక్కి నాశనం చేశారని కౌలు రైతు వాపోతున్నాడు. సుమారు 40వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపాడు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి కేసులో నిందితుడి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సిఐ, ఎస్ఐ

ప్రజాశక్తి-తెనాలి

గంజాయి విక్రయిస్తున్న నిందితుడిని రూరల్ పోలీసులు గురు వారం అరెస్టు చేశారు. అతని నుంచి 745 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం పోలీసుల తనిఖీలలో భాగంగా రూరల్ గ్రామం కొలకలూరు శివారు కాజీపేటలో అను మానితుడిగా ఉన్న నందివెలుగు గ్రామానికి చెందిన తన్నీరు అనిల్ కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. అతనిని విచారించి, గంజాయి విక్రేతగా గుర్తించి అతని వద్ద 745 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు విశాఖపట్నం పాడేరు సమీపంలో గంజాయిని కేజీ రూ.3వేలకు కొనుగోలు చేసి, దానిని చిన్న ప్యాకెట్లు చేసి, కొనుగోలుకు అదనంగా రూ 5 వేల లాభానికి విక్రయిస్తూ, వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నాడు. కొలకలూరు, దుగ్గిరాల చుట్టుపక్కల ప్రాంతాల వారికి విక్రయిస్తున్నట్లు గుర్తించి కొనుగోలుదారుల వివరాలు, అలాగే పాడేరులో గంజాయి విక్రేత వివరాలు సమీకరించి వారిపై కూడా కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితుడిని కోర్టుకు హాజరపరిచామన్నారు. జిల్లా ఎస్పీ, తెనాలి డీఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి విక్రేతలపై నిఘా ఉంచినట్లు చెప్పారు. నిందితుడిని రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, సిబ్బంది కలిసి అరెస్టు చేసినట్లు చెశారని, ఈ సందర్భంగా సిబ్బందిని అభినందిస్తున్నట్లు సిఐ చెప్పారు. ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కూచినపల్లి గ్రామానికి చెందిన బద్దుల వెంకటేష్ ద్విచక్ర వాహనంపై ఈపూరు వైపు వెళ్తుండగా అదే సమయంలో కారంపూడి నుండి వినుకొండ వైపు వెళ్తున్న లారీని దాటే క్రమంలో అదుపుతప్పి లారీ ఢీకొట్టింది. ద్విచక్ర వాహ నంపై ఉన్న వెంకటేష్ కు, పసుపులేటి నాగేంద్రకు గాయాలయ్యాయి. 108 ద్వారా వెంకటేష్ ని ఈపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. లారీని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఘనంగా సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదిన వేడుకలు గురు వారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి వైసిపి కార్యాలయం, దళిత వాడలో వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. జన్మదినోత్సవ కేకును ఎలిమెంటరీ పాఠశాలలోని విద్యార్థులు, వైఎస్ఆర్సిపి గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ అమరా నాగయ్య కట్ చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షులు ఎం.రాంబాబు, కె.శివ నాగేశ్వరరావు, నాయకులు జి. తాతారావు, బి.విజయేందర్ రావు, కె.సాంబిరెడ్డి, సిహెచ్. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని గ్రామాలలో, గ్రామసచివాలయాలలో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేశారు.

ప్రజాశక్తి -కారంపూడి

మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు మాజీ సర్పంచ్ ఆర్.అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 45,238
మిర్చి ఎగుమతి	: 48,735
మిర్చి నిల్వ	: 23,372

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000 - 23,000
నెం.5	10,000 - 17,500
273	16,000 - 16,000
341	9,500 - 19,000
నాన్ ఎసి	
తేజ	9,000 - 24,000
బడిగి	10,000 - 24,000
దేవనూరు డీలక్స్	10,000 - 22,000
తాలుకాయలు	5,000 - 13,000
ఎసి	
334	10,500 - 22,000
నెం.5	10,500 - 19,700
341	11,000 - 17,500
తేజ	9,000 - 23,400
బడిగి	10,000 - 22,000
తాలుకాయలు	7,000 -12,000

వీఆర్‌ఎల సమస్యలు పరిష్కరించండి

- పలు చోట్ల నిరసనలు, తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను, ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని విఆర్‌ఎల సంఘం (సిఐటియు అను బంధం) పట్టణాధ్యక్షులు ఆనంద కుమార్ గురువారం అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్‌ఎలు సిఐటియు మండల కార్యదర్శి పేరు బోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విఆర్‌ఎల సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో ఈ నెల 29 వ తేదీన నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సమస్య లు పరిష్కరం కాకపోతే జనవరి 5వ తేదీన మంగళగిరిలో సీసీఎల్ వద్ద నిరాహార దీక్ష నిర్వహిస్తామని చెప్పారు. అనంతరంఆనంద్ కుమార్ మా ట్లాడుతూ ఖాళీగా ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకులు పోస్టులను వీఆర్‌ఏల చేత భర్తి చేయాలని తెలంగాణ రాష్ట్రంలో లాగా విఆంఎ లకు పే స్కేల్ వర్తింప చేయా లని డిమాండ్ చేశారు. ప్రభు త్వం ప్రకటించిన రూ.500 డి.ఏ.ను 2018 జూన్ నాటి నుంచి వేతనంతో కూడిన డిఎగా తక్ష ణమే కొనసాగించాలన్నారు. రికవరీ చేసిన అమౌంట్ ను వీఆర్‌ఏల ఖా తాకు వెంటనే జమ చేయాల అన్నారు. నామినేలుగా పని చేస్తున్న వీఆర్‌ఏలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒ క్క ప్రభుత్వ సంక్షేమ పథకాలను వీ ఆర్‌ఏలకు కూడా వర్తింప చేసే విధం గా వెంటనే చర్యలు తీసుకోవాలన్నా రు. రీ సర్వేలకు వీఆర్‌ఏలను సొంత గ్రామాలలోనే పనిచేసే విధంగా చర్య లు తీసు కోవాలన్నారు. గ్రామ రెవె న్యూ సహాయకుల చేత అక్రమ డ్యూ టీలను చేయించరాదు అన్నారు. వీఆర్‌ఏలను సర్వీసుకు నిబంధనలకు



వ్యతిరేకంగా పని చేయించరాదని,అంతే కాకుండా శ్రమ దో పిడికి గురవు తున్నారని దీనిని వెంటనే ని లుపుద చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి పలు డి మాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహశీల్దార్ జి.సుజాతకు అంద జేశారు.

ప్రజాశక్తి-నకరికల్లు

స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద



విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏలు మాట్లాడారు.అనంతరం తహశీల్దార్ నగేష్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏల మండల ప్రెసిడెంట్ షేక్ సైదా, సీతయ్య, కోటేశ్వరరావు, అదం సాహెబ్ ,కుంభ అం కమ్మ, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని పెదకూరపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు (సిఐటియు)



నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ నిర్మల కృష్ణకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వీఆం ‾ఏల సంఘం అధ్యక్షులు షేక్ బంధ్గీ సాహెబ్, భద్రాచలం, కొండలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు డిమాండ్ చేశారు. నేడు వీఆర్‌ఏలు రాష్ట్ర వ్యాప్తంగా భాగంగా సమస్యల పరి ష్కరించాలని కోరుతూ సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏ మండల అధ్యక్షుడు మల్లెపువ్వు కోటేశ్వ రరావు మాట్లాడారు.





విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-అమరావతి

రేపటి తరం బాగుండాలన్న సదుద్దేశంతో సీఎం జగన్ ఎన్నో సంచలన పథకాలు అమలుచేస్తున్నారని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు. అమరావతిలోని రామకృష్ణ హిందూ హైస్కూల్ ఆవరణలో ఉచిత ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరరావు పాల్గొన్నారు. అమరావతి మండలానికి సంబంధించి 388 మంది విద్యార్థులకు, పెదకూరపాడు మండలానికి సంబంధించి 241 మందికి ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భావితరాలు బాగుండాలన్న గొప్ప లక్ష్యంతో సీఎం జగన్ ఎన్నో మంచి పనులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రూ.17,500, అందులో ఉపయోగించే బైజూస్ యాప్ విలువ రూ.15,500 అని చెప్పారు. ఒక్కొక్క ట్యాబ్ కోసం రూ.33 వేలు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు ఉపయోగించుకొనా.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరలని ఆకాంక్షించారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండలంలోని ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులను పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి. సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగారావుపాలెం లో 8 వ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వి రామిరెడ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ మీరావలి, సర్పంచ్ షేక్ కరీమూన్ తదితరులు పాల్గొన్నారు


ప్రతిభ చాటిన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ నాతాని, తదితరులు

అథ్లెటిక్స్ పోటీల్లో 'కృష్ణవేణి' విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 19, 20 తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాల అథ్లెటిక్స్ (మహిళలు,పురుషులు) పోటీలలో తమ కళాశాల విద్యార్థులు 5 బంగారు పతకాలు ఒక వెండి, ఒక రజిత పతకం సాధించినట్లు కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. తమ కళాశాలలో బిఎస్సి మూడవ ఏడాది చదువుతున్న విద్యార్థి కె. ప్రసన్నకుమార్ 100 మీటర్ల హడిల్స్ లో గోల్డ్ మెడల్, 4X100 మీటర్ల రిలే పరుగు పందెంలో కె.యలమంద, పి. గోపీనాథ్ ,కె. ప్రసన్నకుమార్, బీకాం మొదటి ఏడాది విద్యార్థి టి.కోటేశ్వరరావు బంగారు పతకాలు సాధించారన్నారు. 100 మీటర్ల పరుగు పందెంలో ప్రసన్నకుమార్ వెండి పతకం, యలమంద రజిత పతకం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అభినందన సభలో లో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఈదర ఆదిబాబు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే ముట్టడిస్తాం

ప్రజాశక్తి-క్రోసూరు

కోసూరు గ్రామపంచాయతి కార్మికులకు ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని క్రోసూరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి,కార్యాలయ సిబ్బందికి మెమోరాండం ఇచ్చి అందుబాటులో లేని ఎండిఓ కి ఫోన్ చేసి సమస్య వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ క్రోసూరు గ్రామపంచాయతిలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు 17 మందికి 8 నెలల జీతాలు ఇవ్వక పోవడం సిగ్గుచేటని విమర్శించారు. దళిత, పేద కుటుంబాలకు చెందిన పారిశుధ్య కార్మికులు ఎనిమిది నెలలు వేతనాలు రాకపోతే ఏ విధంగా కుటుంబాలు గడుస్తాయో ఒక్కసారైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆలోచించారా అని ప్రశ్నించారు. క్రోసూరు గ్రామపంచాయతిలో ఎక్కడ చెత్త ఎక్కడ మురుగు అక్కడే పేరకపోతున్న కనీసం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. శుక్రవారం సాయంత్రానికి వేతనాలను ఇవ్వకపోతే శనివారం గ్రామపంచాయతీ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు క్రోసూరు నాయకులు ఎం మురళి శ్రీనివాసరావు జొన్నాదుల దుర్గ,యం కొండలు,సువార్త మరియమ్మ మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.


క్రోసూరు ఎండిఒ ఆఫీస్ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న పంచాయతి కార్మికులు

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గం పరిధిలో పలువురు వార్డు నిర్వాసితులకు మండలంలోని ఇక్కుర్తి లేఔట్ లో 1067 ప్లాట్లను లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం. రామ్మోహనరావు, నరసరావుపేట ఆర్డిఓ శేషి రెడ్డి, తహశీల్దార్ రమణ నాయక్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులు పట్టాలు తీసుకొని ఇల్లు వెంటనే కట్టుకోవాలని నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో ఇంత పెద్ద ఎత్తున పట్టాల పంపిణీ జరగటం హర్షినిమన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి, సచివాలయాల సిబ్బంది సహకారంతో వెంటనే ఇల్లు నిర్మించుకునేలా చూడాలని తెలిపారు.


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

'యువగళం' టిడిపికి ముగింపు : మంత్రి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్



పోలిపల్లిలో జరిగిన టిడిపి యువగళం, అదే ఆ పార్టీకి ముగింపు సభని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. గురువారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో నిత్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. యువగళం అనంతరం టిడిపి, జనసేనలు సంయుక్తంగా నిర్వహించిన సభ సక్సెస్ కాలేదని,. ఎందుకు కాలేదన్న విష యాన్ని ఇరు పార్టీల నేతలు సమీక్షించుకోవాలని అన్నారు. వ్యతిరేక ఓట్లు చీలకూడదంటూ ఒకటి అయినా చంద్రబాబు , పవన్‌లు ఎప్పుడో విడిపోయారని అన్నారు. గతంలో లోకేశ్‌పై పవన్ కల్యాణ్ చేసిన విమర్శల గురించి ఆయన ప్రస్తావించారు. పాదయాత్ర చేసిన తమ నాయకుడు జగన్ ముఖ్యమంత్రి అయ్యారని, మరి 'యువగళం'తో పాదయాత్ర చేసిన లోకేష్ కు అది సాధ్యం కాదని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ తలుపులు పగల గొడతాం అంటున్న బాబు , పవన్‌లపై విమర్శలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ 51వ జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక ఏరి2యా వైద్యాశాలలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరన్ని ఆయన ప్రారంభించారు .ఈ శిబిరంలో 863 మంది రక్తదానం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు.. రెడ్‌క్రాస్ బృందానికి అంబటి అభినందనలు తెలిపారు.

27న ఎపిపిఎస్‌సి గ్రూప్-2పై అవగాహన

ప్రజాశక్తి-మాచర్ల

ఈ నెల 27న యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎపి ప్రభుత్వం నిర్వహించే గ్రూప్-2పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాసరాజు, కె కేశవరెడ్డిలు తెలిపారు. పట్టణంలోని బిఎస్ఆర్ కళ్యాణ మండపంలో సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు ఈ సదస్సు జరుగుతుందని, ప్రధాన వక్తగా ఎమ్మెల్సి కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారని చెప్పారు. పరీక్షా విధానం గురించి, సిలబస్ గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. గ్రూప్2 పోటి పరీక్షలకు పోటి పడే నిరుద్యోగులు ఈ సదస్సుకు హాజరుకావాలన్నారు. 120 పేజిల స్టడీ మెటిరియల్ ఉచితంగా అందజేస్తామన్నారు.

మిచౌంగ్ నష్టపరిహారం కోసం వినతులు


దుగ్గిరాలలో విన్నవిస్తున్న నాయకులు


తెనాలి మండలం గుడివాడలో విన్నవిస్తున్న నాయకులు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా విలేకర్లు

ఇటీవల మిచౌంగ్ తుపాను వల్ల పంటలు నష్టపోయిన రైతులు, కౌలురైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు, కౌలురైతు సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు పలుచోట్ల రైతు భరోసా కేంద్రాల్లో అధికారులకు గురువారం వినతిపత్రాలు ఇచ్చారు. దుగ్గిరాల, తాడేపల్లి రూరల్ కుంచనపల్లి, పాతూరు, గుండిమెడ, చిర్రావూరు, మెల్లెంపూడి, వడ్డేశ్వరం ఇప్పటం, కొలనుకొండ గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల్లో, తెనాలి మండలం గుడివాడ సచివాలయంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం తాడేపల్లి మండల వ్యవసాయ అధికారి ఎ.శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జె.శివశంకరరావు, ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ చేతికొచ్చిన వరి ధాన్యం, అరటి, కంద, మినుము, ఆకుకూరలు వంటి పంటలు నీట మునిగి, రైతులు, కౌలు రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. అధిక వర్షాల వలన పంటలు నీట మునగడానికి ప్రధాన కారణం పంట పొలాలలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడమేనని విమర్శించారు. బాధిత రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సత్వరమే పంట నష్టం అంచనా వేసి, రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఎకరానికి రూ.25 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ-క్రాప్, సిసిఆర్‌సి కార్డుతో సంబంధం లేకుండా, కౌలు రైతులకే నేరుగా పరిహారం అందించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు అందించాలని, పాత పంట రుణాలు రద్దుచేసి, కొత్తగా రుణాలు రైతులకు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పనులను కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు, ఉపాధి కార్మికులకు అదనంగా 50 రోజులు పని దినాలు కల్పించి ఆదుకోవాలని కోరారు. డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిచి, పంటలు ముంపుకు గురికాకుండా, శాశ్వత చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం విధించిన నిబంధనలను సడలించి, అన్ని పంటలను మద్దతు ధరలకే కొనుగోలు చేయాలని, ఉచిత బీమాను అన్ని పంటలకు వర్తించే విధంగా చర్యలు చేపట్టి, రైతు, కౌలు రైతులను , వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు డి.వెంకటరెడ్డి, కె.ఈశ్వరరెడ్డి, ఎస్‌కె ఎర్రపీరు, టి.బక్కిరెడ్డి, పి.వీరాస్వామి, ఎస్.కోటేశ్వరరావు, జె.బాలరాజు, ఎన్.యోగేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, బిఎస్ఎల్ రావు, వై.రాఘవులు, బి.సుబ్బారావు, జి.శివశంకర్, టి.శ్రీనివాసరావు. కె.గగారిన్, కె.కృష్ణారావు, కె.రవి, నాగరాజు, టి.శ్రీహరి పాల్గొన్నారు.



ప్రజలంతా కలిసిమెలిసి జీవించాలి

క్రిస్మస్ వేడుకల్లో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థల ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లో క్రిస్మస్ వేడుకల హైటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, బిషప్ డాక్టర్ చిన్నాబత్తిని భాగయ్య , రాష్ట్ర క్రిస్టియన్ అఫైర్స్ అడ్వైజర్ మద్దు బాలస్వామి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్, జేసీ మాట్లాడుతూ క్రిస్మస్ కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ అన్నారు. బిషప్ డాక్టర్ చిన్నాబత్తిని భాగయ్య క్రిస్మస్ సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ డైరెక్టర్ మనోరంజనీ, పాస్టర్లు పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, చిన్నాబత్తిని భాగయ్య కట్ చేశారు. కార్యక్రమంలో క్రీస్తు గీతాలకు చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. డిఆర్‌ఒ కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్

సమాజంలోని చాలా సమస్యలను డబ్బు పరిష్కరించలేదని, ప్రేమతో అన్ని సమస్యలను తీర్చవచ్చునని స్టూడెంట్ కౌన్సిలర్, మోటివేషనల్ స్పీకర్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో విద్యార్థులు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులందరూ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో క్రిస్మస్ వేడుకలు

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఫాదర్ జోసఫ్, ఫాదర్ బాలరాజు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఫాతిమారాణి విద్యార్థినులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



జిజిహెచ్‌కు రెండు అంబులెన్సులు కేటాయింపు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి



గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలమ (జిజిహెచ్) ఆస్పత్రికి సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి కేటాయించిన రెండు అంబులెన్సులను మంత్రి విడదల రజనీ గురువారం సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా పచ్చజెండా ఊపి ప్రారంభించారు. బ్లడ్ బ్యాంకును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రజిని మాట్లాడుతూ జిజిహెచ్‌పై ప్రజల్లో నమ్మకం పెరగడంతో వేలాది మంది ఆసుపత్రికి వస్తున్నారంటే ఇక్కడ వైద్యులు అందిస్తున్న సేవలు మరువలేమని కొనియాడారు. జిజిహెచ్ అభివృద్ధి కోసం నాడు-నేడు కింద ప్రభుత్వం రూ.500 కోట్ల కేటాయించిందని అన్నారు. మూలనపడ్డ మాత శిశు సంరక్షణ కేంద్రం జింఖానా సహకారంతో రూ. వంద కోట్ల పనులు చేపట్టినట్లు చెప్పారు. సిఎస్ఆర్ కింద 10 అంబులెన్స్‌లను కేటాయిస్తే జిజిహెచ్‌కు రెండు అంబులెన్స్ కేటాయించినట్లు వివరించారు. ఈ రెండు వాహనాలు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు కేటాయిస్తున్నట్లు ఆమె తెలిపారు. 108 వాహనాలతో పాటు అదనంగా మరో రెండు వాహనాలు అందుబాటులో ఉంటాయన్నారు. మరో రూ.ఏడున్నర కోట్లతో సర్వీస్ బ్లక్‌ను పనులు చేపడుతున్నామన్నారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాల్లో ఖాళీలను భర్తీ చేస్తున్నామని చెప్పారు. ఆస్పత్రి నిర్వహణలో సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ముస్తాఫా, మద్దాలి గిరిధర్, డిఎంహెచ్‌ఒ డాక్టర్ శ్రావణబాబు, డిసిసిబి ఛైర్మన్ లాలుపురం రాము, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పద్మావతి, డిప్యూటీ మేయర్ సజిల పాల్గొన్నారు. నాట్కో కేంద్రంలో పేదలకు పండ్లు పంపిణి చేశారు.

ఆస్తులకు భద్రత లేని భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-తెనాలి

ప్రజల ఆస్తులకు భద్రత లేని భూహక్కు చట్టంపై తెచ్చిన యాక్ట్ ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎం



వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ చట్టం లోపభూయిష్టంగా ఉందన్నారు. ఆస్తుల వివాదాలకు సంబంధించిన కేసులు ఇప్పటివరకు కోర్టులలో పరిష్కరించుకునే వారని, అందుకు భిన్నంగా రెవెన్యూ శాఖ పరిధిలో ఉండే ట్రిబ్యునల్‌లో పరిష్కరించుకునేందుకు ఈ చట్టం ప్రవేశపెట్టారని అన్నారు. ట్రిబ్యునల్‌లో రెవెన్యూ అధికారి చైర్మన్గా ఉంటారని, అతని విచక్షణ మీదే తీర్పు ఆధారపడి ఉంటుందని, చట్టంతో పని లేదని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ ప్రమేయం కూడా ఉండొచ్చునని, ఫలితంగా వాస్తవ హక్కుదారులు నష్టపోయే ప్రమాదం ఉందని, ఈ చట్టాన్ని రద్దు చేశా చేయాలని డిమాండ్ చేశారు.

నేటి నుండి కోర్టు విధుల బహిష్కరణకు తీర్మానం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం నుండి 29 వరకూ కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలపాలని గుంటూరు బార్ అసోసియేసన్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వ్లల వచ్చే పర్యవసానాలు, అనర్థాల గురించి బుధ, గురువారాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.కె.సురేష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో న్యాయవాదులు కూలంకషంగా చర్చించారు. కోర్టులతో ప్రమేయం లేకుండా రెవెన్యూ అధికారులకే భూహక్కులపై నిర్ణయాధికారం కట్టబెట్టటం వల్ల భూ యజమానులు, ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులు, సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. దీని వల్ల అవినీతి మరింత పెచ్చుమీరే అవకాశం ఉందని న్యాయవాదులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేసే వరకూ వివిధ దశల్లో ఆందోళనలు చేపడతామని గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా బార్ ఫెడరేషన్ చైర్మన్ కె.వి.కె.సురేష్ వెల్లడించారు. సీనియర్ న్యాయవాదులతో కలిపి ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

బాధ్యతలు చేపట్టిన సబ్‌కలెక్టర్ ప్రకార్ జైన్

ప్రజాశక్తి - తెనాలి



తెనాలి సబ్ కలెక్టర్‌గా ప్రకార్ జైన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈయన 2020-21 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. కాకినాడ, ఢిల్లీలో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం తొలి పోస్టింగ్ తెనాలి సబ్ కలెక్టర్‌గా పొందారు. తెనాలి వచ్చిన ఆయన తొలుత వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత ఉన్న తెనాలి సబ్ కలెక్టర్‌గా తొలి పోస్టింగ్ పొందడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించాల్సిన ప్రధాన బాధ్యత ప్రస్తుతం తనమీద ఉన్నట్లు చెప్పారు. అన్ని మండలాలు పర్యటించి పరిస్థితులను అధ్యయనం చేస్తానని, అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వంఈనెల 26 నుండి ఆడుదాం ఆంధ్రా క్రీడలు నిర్వహిస్తున్నందున, విద్యార్థులు అందరూ క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించేందుకు ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ, గుంటూరు ప్రభుత్వ ఉమెన్స్ కాలేజిలో నిర్వహిస్తున్న సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.సమీర్, ఎం.కిరణ్ ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే డిగ్రీ విద్యార్థులు ఆడుదాం ఆంధ్రాకు పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఈనెల 27 నుండి ఎఎన్‌యు పరిధిలో సెమిస్టర్ పరీక్షలు, 28 నుండి గుంటూరు ఉమెన్స్ కాలేజి పరీక్షలు ప్రారంభం అవుతాయన్నారు. దీంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పోటీల్లో పాల్గొనే అవకాశం కోల్పోతారని, కావున పరీక్షలు వాయిదా వేయాలని కోరారు.

ఆడుదాం ఆంధ్రాకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు : క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతకు ఆడుదాం ఆంధ్ర ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశం ఇస్తుందని, ఆసక్తి ఉన్న వారు స్థానిక వార్డు సచివాలయంలో పేరు నమోదు చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం కమిషనర్ చాంబర్‌లో ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బ్యాడ్మింటన్ విభాగాల్లో వార్డు సచివాలయాల స్థాయి నుండి మండల, అసెంబ్లీ నియోజ కవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకూ ఈ పోటీలు జరుగుతా యన్నారు. సచివాలయ అడ్మిన్, ఎడ్యుకేషన్ కార్యదర్శులు సచివాలయం పరిధిలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారి నుండి వివరాలు తీసుకొని ఆన్‌లైన్ చేస్తు న్నారని, ప్రతి సచివాలయం పరిధిలో రిజిస్ట్రేషన్ జరిగేలా డిప్యూటీ కమిషనర్లు భాధ్యత తీసుకోవాలన్నారు. సమావే శంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, కె.రవీంద్ర పాల్గొన్నారు.

చదరంగం పోటీల్లో సెయింట్స్ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థినులు ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ అంతర్ కళాశాలల చదరంగం పోటీల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఫాతిమారాణి తెలిపారు. అంతేకాకుండా అంతర్ యూనివర్సిటీ పోటీలకు ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారన్నారు. ఆయా విద్యార్థులను గురువారం ప్రిన్సిపాల్ అభినందించారు. తాము విద్యతోపాటు, క్రీడలకూ ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఫిజికల్ డైరెక్టర్ జి.బాలశౌరెడ్డి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ కె.సుస్మితను అభినందించారు.



ఇచ్చిన హామీలను అమలు చేయండి

● కొనసాగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మె ● పలు చోట్ల మానవహారాలు ● సమ్మెకు ప్రజా సంఘాలు, రాజకీయపార్టీల మద్దతు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సచివాలయాల్లో పని చేయాల్సిన వారు అంగన్వాడీ కేంద్రాల్లో కూర్చుంటే సచివాలయాల్లో పనులెవరు చేస్తారని ఎపి కౌలు రైతుల సంఘం అధ్యక్షులు వై. రాధాకృష్ణ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. స్థానిక పండరీపురంలోని సిఐటియు కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లు అండ్ హెల్పర్లు యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి పదోవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారినుద్దేశించి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను విచ్చినం చేసేందుకు అనేక ఎత్తులు వేస్తోందని, అందులో భాగంగానే కొన్ని సెంటర్లు ప్రారంభించారని ప్రచారం చేయటాన్ని నమ్మొద్దని కోరారు. గతంలో తాళాలు పగులకొట్టిన వారిపై తప్పని సరిగా కేసులు నమోదు చేయాలని. అంగన్వాడీ కేంద్రాలలో మహిళలే ఉండాలని చెప్పి మహిళలనే తీసుకుందని అన్నారు. సచివాలయ సిబ్బంది పురుషలను పెట్టి అంగన్వాడీ కేంద్రాలను నడపటం దుర్మార్గమైన చర్య అని, ప్రభుత్వాలే తప్పులు చేస్తున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రిని ఆయన ఇచ్చిన హామీలనే నెరవేర్చాలని, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయమని కోరుతున్నామన్నారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను తీర్చే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. అనంతరం నరసరావుపేట సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ డివిజన్ అధ్యక్షుడు సాతులూరి లోతర్,అంగన్వాడీ వర్కర్లు అండ్ హెల్పర్ల సంఘం గౌరవాధ్యక్షులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, అంగన్వాడీ వర్కర్లు అండ్ హెల్పర్లు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి .సావిత్రి కె .రమాదేవి పాల్గొన్నారు

ప్రజాశక్తి-మాచర్ల

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సబబు కాదని సిఐటియు పల్నాడు జిల్లా కార్యదర్శి మల్లేశ్వరి విమర్శించారు. అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లు గొంతెమ్మ కోర్కెలు కాదని అన్నారు. ప్రభుత్వం పంతానికి పోకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీల కార్యాలయాల తాళాలను పగలకొట్టడం, ఇతర సిబ్బందితో వారి పని చేయించటం హేయమైన చర్యలని ప్రభుత్వం ఇటువంటి పనులు మానుకోని వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిర, కె.పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, రుక్మిణి, మహలక్ష్మీ, శివపార్వతీ, జిజిభాయ్, రహేనా, చంద్రకళ, లీలావతి, వెంకటరమణ, నాగలక్ష్మీ, రాధ, హైమవతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

10 రోజుల నుండి సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం జగన్మోహన్ రెడ్డికి చీమ కుట్టినట్టు కూడా లేదని సిఐటియు మండల కార్యదర్శి పి.సూరిబాబు విమర్శించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి పురవీధుల్లో కోలాటం ఆడారు. గాంధీ బొమ్మ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో సిఐటియు సయ్యద్ మోదిన్ వలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు.రైతు సంఘం నాయకులు బి.నాగేశ్వరరావు, జి.కోటే శ్వరరావు, కోటిరెడ్డి, అంగన్వాడి వర్కర్స్ డి.శాంతమని, షేక్ హజ్ర,కవిత, సుజాత, శివరంజని, ఊర్మిళ, అరుణ,పద్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-క్రోసూరు

క్రోసూరులో జరుగుతున్న అంగన్వాడీల దీక్షకు ఐద్వా (ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్) మహిళా సంఘం తమ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఒక కుటుంబం గౌరవంగా జీవించాలి అంటే కనీసం 26 వేల రూపాయలు ఉండాలన్నారు. అనంతరం క్రోసూరు మండల ఐద్వా సంఘం నాయకులు టి.విజయకుమారి, ఐద్వా సంఘం,మండల కమిటీ సభ్యురాలు జి.ఎలిసమ్మ మాట్లాడారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా భిక్షాటన చేశారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

అంగన్వాడీల సమ్మెకు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలి పాయి. పెదకూరపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తమ డిమాండ్లు నెరవేర్చాలని సమ్మె చేపట్టారు. సమ్మెకు ఫ్యాప్టో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నేమతుల్లా , బి.శివశంకరరావు, పివిడి ప్రసాదు, ఎస్.సాంబశివరావు, షేక్ హషం మద్దతు పలికారు. వీరితోపాటు సిఐటియు అనుబంధ సంఘ వీఆర్‌ఏలు కూడా సంఘీభావం తెలిపారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

స్థానిక తాలూకా సెంటర్‌లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరాహారదీక్షలు చేపట్టారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. కెవిపియస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతపల్లి నాగమల్లేశ్వరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి టి. పెద్దిరాజులు నిరహారదీక్ష శిబిరాన్ని సందర్శించి,అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. అనంతరం తాలూకా సెంటర్లో మానవహారం నిర్వహించారు. అయితే సత్తెనపల్లి పట్టణ పోలీసులు మానవహారన్ని భగ్నం చేశారు. ట్రాఫిక్‌కు. అంతరాయం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని పట్టణ సిఐ ప్రభాకర్ అంగన్వాడీలను బెదిరించారు. తాలూకా సెంటర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ బసవకుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు సత్తెనపల్లి మండల కార్యదర్శి పి.మహేష్ , సత్తెనపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు జి సుజాత, కార్యదర్శి ఎస్.అహల్య, సెక్టార్ లీడర్స్ ధనలక్ష్మీ, చాముండేశ్వరి, జ్యోతి, అంజలీ, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

సచివాలయ ఉద్యోగులతో అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి తెరిపిస్తుండడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు సిఐటియు,రైతు సంఘం,మహిళా సంఘం, కౌలు రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మాదలలో ప్రజా సంఘాల నాయకులు పర్యటించారు. అంగన్వాడీ కేంద్రాలను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేశారు. కార్యక్రమంలో నాయకులు జి.బాలకృష్ణ, కె. సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి జి.జాలయ్య, పఠాన్ సైదాఖాన్, సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఐ. సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని సురేష్ మహల్ వద్ద జరుగుతున్న అంగన్వాడీల సమ్మె శిబిరానికి పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅంగన్వాడీల పోరాటానికి టిడిపి.జనసేన పార్టీలు అండగా ఉంటాయన్నారు. అంగన్వాడీలకు వయోపరిమితిని పెంచి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్కర్లకు ఐదు లక్షలు హెల్పర్లకు 2 లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత ఎఎల్. ప్రసన్నకుమారి, ఎఐటియుసి రాష్ట్ర నాయకురాలు శారమ్మ, ఎ.ఆంజనేయులు, బి.కోటయ్య ,నాయకులు జి.పద్మ, షేక్. మున్ని ,పి. ఉమా, శంకరి, శ్రీదేవి, కృష్ణకుమారి, ప్రసూనాంబ, విజయ కుమారి, తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.



చిలకలూరిపేటలోని సిఐటియు కార్యాలయంలో మాట్లాడుతున్న వై. రాధాకృష్ణ



మాచర్లలో..



క్రోసూరులో..



సత్తెనపల్లి తాలూకా సెంటర్లో అంగన్వాడీల మానవహారాన్ని అడ్డుకుంటున్న పోలీసులు



అమరావతిలో కోలాటాలు, నృత్య ప్రదర్శనలతో అంగన్వాడీలు



పిడుగురాళ్లలో..



సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న జివి ఆంజనేయులు

రాయితీపై విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-నకరికల్లు

మండలంలోని దేచవరం, రూపేనగుంట్ల గ్రామాలలో జెజి-11రకం శనగ విత్తనాలను 80శాతం రాయితీపై రైతులకు పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా పదివేల క్వింటాల శనగ విత్తనాలకు,9500 క్వింటాల జేజి 11 రకం మరియు 500 క్వింటాళ్లు కె ఏ కె విత్తనాలను, 100,క్వింటాళ్లు మినుము, 100 క్వింటాళ్ల పెసర 80 కింటాళ్లు నువ్వులను 80 శాతం రాయితీపై పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.



సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మాచర్ల

ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, అనేక మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. 18వ వార్డులో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి తన సొంత నిధులతో నిర్మాణం చేపట్టిన తెలుగు బాప్టిస్టు క్రీస్తు కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి యువజన విభా గంగా ఉపాధ్యక్షులు పి.వెంకటరామిరెడ్డి, జిల్లా వ్యవ సాయ సలహ మండలి చైర్మన్ కె.సాయిమార్కోండారెడ్డి, యార్డు చైర్మన్ టి. వెంక టేశ్వం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గంజి చిరంజీవి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్త బస్టాండ్ సెంటర్‌లోని వైయస్సార్ విగ్రహం వద్ద 51 కేజీల కేకును కట్ చేశారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, దామర్ల కుబేర స్వామి, కె.ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

జిడిసిసి బ్యాంకును సందర్శించిన ఎజిఎం

ప్రజాశక్తి- రొంపిచర్ల

సంతగుడిపాడు జిడిసిసి బ్యాంకులో బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి సుబ్బా రావు సందర్శించారు. బ్యాంకులో సిబ్బందితో సొసైటీల సీఈఓ లతో సమీక్ష నిర్వహించారు. బ్యాంకులో జీరో అకౌం ట్ పొదుపు ఖాతాలను ప్రారంభిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుబ్బారావు చెప్పారు.

వైసిపి నాయకుల దాడిపై విలేకరుల ఫిర్యాదు

ప్రజాశక్తి - మాచర్ల

దుర్గి మండలానికి చెందిన ఓ వైసిపి నాయకుడిని హత్య చేసేందుకు కిరాయి మనుషులు వచ్చారని తెలుసుకున్న వైసీపీ నాయకులు వారిలో కొందరిని గురువారం పట్టణంలో పట్టుకున్నారు. వారికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నట్లు పట్టణ సీఐ శరత్ కుమార్ చెప్పారు. విలేకరులపై దాడి చేసిన వైసిపి నాయకులు.. దుర్గి మండలానికి చెందిన ఓ వైసిపి నాయకుడిని హత్య చేసేందుకు వేరే ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు వచ్చారని, వారిని పట్టుకునేందుకు వైసిపి నాయకులు తిరుగు తుండ డంతో వారిని ఫోటోలు తీసేందుకు వెళ్లిన విలేకరులపై వైసీపీ నాయకులు దాడి చేశారు. ఆంధ్రజ్యోతి విలేకరి ఆది విష్ణు యాదవ్, మరో ఛానల్ విలేకరి పార్టీ బండ్ల కేశవ పై దాడి చేశారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ ఆది విష్ణు యాదవ్, కేశవులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు





తుళ్లూరులో మోకాళ్లపై నిలబడి వేపాకులు తింటూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు, నాయకులు... వట్టిచెరుకూరులో సంఘీభావంగా మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రభుత్వం దిగొచ్చే వరకూ సమ్మె

బహుముఖ రూపాల్లో కొనసాగిన అంగన్వాడీల నిరసనలు - లబ్ధిదారులు, చిన్నారులతోపాటు పలు పార్టీలు, సంఘాల మద్దతు



తెనాలి



మంగళగిరి

ప్రజాశక్తి - వట్టిచెరుకూరు

తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం పదో రోజుకు చేరింది. సమ్మెకు వివిధ పార్టీలు, సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు సమ్మె శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన వట్టిచెరుకూరులోని శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు సందర్శించి మాట్లాడారు. మాతా శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు దశాబ్దాలుగా సేవలందిస్తున్నారని చెప్పారు. అందరికీ పౌష్టికాహారం అందించే వారి కుటుంబాలే అరకొర జీతాలతో గడవడం కష్టమవుతోందని, దీనికితోపాటు తీవ్ర పనిభారం, రాజకీయ వేధింపులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత ఎన్నికలకు ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలనే అమలు చేయాలని వారు కోరుతున్నారని, అయినా ప్రభుత్వంలో సరైన స్పందన కనిపించడం లేదని విమర్శించారు. పైగా సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, వీటిని ఎదుర్కొని ఉద్యమించాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, మండల కార్యదర్శి జి.నాగరాజు, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి ఎ.పద్మ, నాయకులు నవరత్నమని, ధనలక్ష్మి, అనురాధ, విజయ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. సమ్మెకు సంఘీభావంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ తరుపున రూ.వెయ్యిని యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.నాగరాజు అందించి మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు నగరాజకుమారి, కుసుమ, సుభాషిణి, కరిమూన్, వనజా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీలు వేపాకులు తింటూ మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, రాజధాని డివిజన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవి, ఎం.భాగ్యరాజు మద్దతు తెలిపి మాట్లాడారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అంగన్వాడీలు సొంత డబ్బులతో గ్యాస్ సిలిండర్లు, తాగునీరు కొనాల్సి వస్తోందని, మరోవైపు విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా జీతాలు మాత్రం పెంచరా? అని ప్రశ్నించారు. కేంద్రాల తాళాలు పగలగొట్టి



ప్రత్తిపాడు



తాడేపల్లి

స్తున్నారని, అంగన్వాడీలు చేసే పని ఇతరులు చేస్తారా? అని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే సమ్మె ఉధృతమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు స్వర్ణలత, కరీమూన్, నాయకులు అన్నామణి, రజని, కామేశ్వరి, విజయలక్ష్మి, కరుణ, సుజాత, షేక్ జానీబేగం, నాగమల్లీశ్వరి, సీత, పెద్దమ్మాయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సమ్మె శిబిరం వద్ద వంటావార్పుతో అంగన్వాడీలు నిరసన తెలిపారు. శిబిరాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి సందర్శించి మద్దతుగా మాట్లాడారు. సమ్మె మొదలైన రోజున ప్రిన్సిపల్ సెక్రటరీ చర్చలకు ఆహ్వానించి బెదిరింపులకు పాల్పడ్డారని, మరోమారు మంత్రివర్గ కమిటీ అని పిలిచి సమస్యల పరిష్కారం చేసేది లేదని సమాధానం ఇచ్చారని, అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. సిఐటియు మండల కార్యదర్శి వై.గాంధీరామ్మోహన్‌రావు, రైతుసంఘం నాయకులు సిహెచ్.భాస్కరరావు అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక మెయిన్ బజార్, గౌతమ్ బుద్ధ రోడ్‌లో అంగన్వాడీలు భిక్షాటన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్‌లోని సమ్మె శిబిరాన్ని ఎయిమ్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. అధ్యక్షులు జి.కోటేశ్వరరావు, కార్యదర్శి పి.శివశంకర్, సిఐటియు నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, వై.కమలాకర్, యూనియన్ నాయకులు హేమలత, జయశ్రీ, సుహాసిని, రుక్మిణి, టిడిపి నాయకులు ఎం.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపరలో సమ్మె



తాడికొండ

శిబిరానికి ప్రీస్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు వచ్చి సంఘీభావం తెలిపారు. మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి కె.చంద్రశేఖర్, అధ్యక్షులు నిర్మల జ్యోతి, విశ్రాంతకుమారి, సంతోష్ కుమారి, శ్రీలక్ష్మి, దీప్తి, మాధవి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక విఎస్ఆర్ కళాశాల ఎదురుగా సమ్మె శిబిరాన్ని లబ్దిదారులు, చిన్నారులు సందర్శించి మద్దతు తెలిపారు. ఆటపాటలతో వినూత్న నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు కె.బాబూ ప్రసాద్, ఎవిఎన్ కుమారి మాట్లాడారు. సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి హుస్సేన్‌వలి. పి.పావని, ఎలిజబెత్, విజయకుమారి, రంగపుష్ప పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మేడికొండూరు

ప్రధాన కూడలిలో భిక్షాటన చేశారు. యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు ధనలక్ష్మి, శివపార్వతి, జమీల, స్వరూప పాల్గొన్నారు. కౌలురైతు సంఘం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, సిపిఐ నాయకులు ఎం.శివశంకర్‌రావు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రమైన ఫిరంగిపురంలో మానవహారంగా నిరసన తెలిపారు. సమ్మె శిబిరాన్ని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ నాగమల్లేశ్వరరావు సందర్శించి సంఘీభావంగా మాట్లాడారు. నాయకులు రజిని, సీతారాఘవ, సామ్రాజ్యం, అనురాధ, మల్లేశ్వరి, నందిని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

తహశీల్దార్ కార్యాలయం నుంచి పట్టణంలోని మెయిన్‌రోడ్డు మీదుగా అంగన్వాడీలు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. యూనియన్ మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులు వి.దుర్గారావు, యూనియన్ నాయకులు సరళ, తబితా, కిరణ్మయ్, మాణిక్యం, శ్రీదేవి, భవాని, సుజాత, లక్ష్మి, శోభా, వరలక్ష్మి, ఫాతిమా, మాధూరి పాల్గొన్నారు.



కొల్లిపర



మేడికొండూరు



ఫిరంగిపురం



పసుపు యార్డులో సెమీక్రిస్మస్

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో చైర్మన్ షక్ బాజీ ఆధ్వర్యంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎంపిపి డి.సంతోష రూపవాణి, జెడ్‌పిటిసి ఎం.అరుణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రక్షణ సైన్యం చర్చి ఫాదర్ ఇస్రాయిల్ క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ఎన్.శ్రీనివాసరావు, వైసిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు ఎస్.రత్నం, డి.వీరయ్య, షేక్ జానీ, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో జీడీ, సీఆర్‌పీఎఫ్ తదితర విభాగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షలకు అవసరమైన ఉచిత శిక్షణను రామ్‌కీ ఫౌండేషన్, రీ సస్టెయినబిలిటీ లిమిటెడ్, గ్రీన్‌స్పేస్ హౌసింగ్ అండ్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్‌లు అందిస్తున్నట్లు రామ్‌కీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన 18 నుంచి 23 ఏళ్లలోపు గల ఓసీ అభ్యర్థులు, 26 ఏళ్లలోపు ఓబీసీ, 28 ఏళ్లలోపు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు శిక్షణకు అర్హులన్నారు. మొదటి విడత అర్హత పరీక్షకు హాజరు కాలేకపోయిన ఆంధ్రప్రదేశ్ అభ్యర్థుల సౌకర్యార్థం ఈనెల 23న గుంటూరు జిల్లా పెదపరిమిలోని రామ్‌కీ ఫౌండేషన్ నైపుణ్య శిక్షణకేంద్రంలో మరోసారి అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. అర్హత పరీక్ష ఫలితాలు 24న, ఎంపికైన అభ్యర్థుల జాబితా 25న ప్రకటిస్తారని, ఎంపికైన వారికి ఈనెల 26 నుండి ఉచిత వసతి, భోజనం, స్టడీ మెటీరియల్‌తో శిక్షణ ఉంటుందని, ఇతర వివరాలకు 7337585959, 9000797789 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామాంజనేయులు

ఏలూరి బ్యాంకులో ఖాతాదారుల సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు : బ్రాడీపేటలోని ఏలూరి బ్యాంక్ ఖాతాదారుల సమావేశం గురువారం ముఖ్య శాఖాధికారి ఎన్.సీతారామాంజనేయులు అధ్యక్షతన బ్యాంకు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అందిస్తున్న సేవలను ఖాతాదారులు కొనియాడారు. విప్లవాత్మక డిజిటల్ సేవలు పెంపొందించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. సీతారామాంజనేయులు మాట్లాడుతూ బ్యాంకు వ్యాపారం ఈ ఏడాది రూ.58 కోట్ల నుండి రూ.68 కోట్లకు పెరిగినట్లు తెలిపారు. ముఖ్య కార్యనిర్వహణాధికారి టి.శ్రీనివాసు గత రెండు సంవత్సరాలుగా కొత్తగా ప్రారంభించిన వివిధ డిజిటల్ సేవల గురించి వివరించారు. ఖాతాదారుల సందేహాలను ఎజిఎం సిహెచ్ శంకరరావు నివృత్తి చేశారు.

సరస్వతి ఫౌండేషన్ దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి, పెదకాకాని రూరల్ : స్థానిక అంబేద్కర్ నగర్లోని డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ సాంస్కృతిక భవనం వద్ద వృద్ధులకు సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఎం.చంద్రశేఖరరావు, సిపిఐ నాయకులు పి.సత్యనారాయణ, షేక్ ఆరిఫ్, వార్డు సభ్యులు ఎం.శేఖర్ పాల్గొన్నారు.

సృజనకు పదును.. ప్రదర్శనలతో అచ్చెరువు..

ప్రారంభమైన బాలోత్సవం - ఆకట్టుకున్న నమూనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు - వందలాది మంది విద్యార్థులతో పండగ సందడి



ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

వివిధ వేషధారణల్లో, బహుముఖ ప్రదర్శనల్లో విద్యార్థులు అలరించారు. తమ నైపుణ్యాన్ని చాటుతూ.. తమ సృజనకు పదును పెడుతూ బిజీబిజీగా గడిపారు. చిన్నారుల కోలాహలం, తల్లిదండ్రులు, ప్రేక్షకుల కరతాళ ధ్వనులు, హర్షాతిరేకాల మధ్య ఎర్రబాలెంలోని డాన్ బాస్కో పాఠశాల ప్రాంగణం పండగ సందడిని తలపించింది. ఉత్సవానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ విభేదాలేమీ లేని సమ భావనను కాంక్షించే భావి పౌరులుగా విద్యార్థులు ఎదగాలని, తమ సృజన, నైపుణ్యంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

మంగళగిరి - తాడేపల్లి బాలోత్సవం రెండో పిల్లల పండుగ గురువారం ఉత్సాహపూరితమైన వాతావరణంలో ప్రారంభమైంది. రెండ్రోజులపాటు సాగే ఉత్సవాలను ఎమ్‌టిఎంసి కమిషనర్ నిర్మల్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభకు నిర్మల కళాశాల ప్రిన్సిపాల్, బాలోత్సవం అధ్యక్షులు వివి ప్రసాద్ అధ్యక్షత వహించారు. బాలోత్సవం వ్యవస్థాపకులు వాసిరెడ్డి రమేష్‌బాబు, అమరావతి బాలోత్సవం నిర్వాహకులు పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ బాలోత్సవం చిన్నారులతో మమేకమై ఉన్నప్పుడు మధురానుభూతులు ఎల్లప్పుడు నిలిచి ఉంటాయన్నారు. ఆలోచనలను వికసింప చేయడానికి ఇటువంటి వేదికలు ఎంతో అవసరమని చెప్పారు. రాయల్ గ్యాస్ కంపెనీ అధినేత, బాలోత్సవం గౌరవ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ రాణించాలని, శక్తి సామర్థ్యాలను ప్రదర్శించేందుకు ఇటువంటి వేదికలు చాలా అవసరమని చెప్పారు. ఉపాధ్యక్షులు గోపాలం సాంబశివరావు మాట్లాడుతూ బావి పౌరులుగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాకినాడ క్రియా నిర్వహకులు ఎస్ఎస్ఆర్ జగన్నాథరావు మాట్లాడుతూ బాలల్లో ఉన్నటువంటి శక్తియుక్తులను ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రదర్శించేందుకు సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ఉత్సవాలు చాలా అవసరం అన్నారు. మంగళగిరి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మీసం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వమే ఇటువంటి బాలోత్సవాలను నిర్వహిస్తే ఉపయుక్తంగా ఉంటుందన్నారు. బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాయలో సమాజం కుళ్లిపోతున్న క్రమంలో బాలలను ప్రేరణగా ప్రేమగా పలకరించే పిలుపులు కరువయ్యా అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాలోత్సవం ఉపాధ్యక్షులు సికె కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ఎం.విజయ రామ్మోహన్రావు, ఆర్.ఆదినారాయణ, కార్యదర్శి జె శేషయ్య, శ్రీలక్ష్మి, విజె. కళాశాలల డైరెక్టర్



పి.రాజశేఖర్, ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్ డైరెక్టర్ శిందే బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న ప్రదర్శనలు

వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ వేదికపై జరుగుతున్న బాలోత్సవం ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. శాస్త్ర సాంకేతిక అకాడమిక్ ప్రదర్శనలతో పాటు సాంస్కృతిక కళా ప్రదర్శనలకు డాన్‌బాస్కో హైస్కూల్ వేదికయింది. 44 రకాల ఈవెంట్లలో, 150 పాఠశాలల నుండి సుమారు 3000 మందికి పైగా విద్యార్థులు బాలోత్సవ కార్యక్రమాలకు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.



గ్యాస్ లీక్ అయితే సంబంధిత యజమానిని అలర్ట్ చేయడంతో పాటు రెగ్యులేటర్ను ఆటోమేటిక్‌గా ఆఫ్ చేసే విధానాన్ని కాజ గ్రామానికి చెందిన శ్రీశ్రీనివాస విద్యా విహార విద్యార్థి రామ్ చక్రి నమూనాను ప్రదర్శించారు.

ఉండవల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినులు మట్టిలేని ప్రాంతంలో హైడ్రోపోనిక్స్ వ్యవసాయం ద్వారా పంటలు పండించే విధానాన్ని తెలియజేసే ప్రదర్శనలను చేశారు. పాత న్యూస్ పేపర్లతో మోడల్ డ్రెస్‌లను తయారుచేసి ధరించిన డాన్ బాస్కో హై స్కూల్‌కు చెందిన విద్యార్థిని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

భరతమాత వేషధారణలో కాజా గ్రామానికి చెందిన ఓ చిన్నారి దేశంలో కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంత విభేదాలు, వివక్షకు తావులేదంటూ భారతదేశం నాదంటూ... మత సామరస్యం వర్థిల్లాలి అంటూ సందేశాత్మక ఉపన్యాసం అందించింది. చెత్తను వేరు చేసే విధానాన్ని తెలియజేస్తూ క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా నినాదంతో బాలుడు ప్రత్యేక నమూనాలను తయారు చేసుకొని ప్రదర్శనలో పాల్గొనేందుకు వచ్చాడు.

రాముడు వేషధారణ, బుద్ధుడు, ముస్లిమ్ పెళ్లికూతురు, ఝాన్సీ లక్ష్మీబాయి, యముడు, జై జవాన్ జై కిసాన్ వేషధారణ, యముడు వేషధారణల్లో చిన్నారురులు కళ్లను కట్టిపడేశారు. వ్యాస రచన, ఆర్ట్ పోటీలకు విశేష స్పందన లభించింది. డాన్స్, గీతాలాపన, స్కిట్ పోటీలకు స్పందన లభించింది.

భళా బాలలు..

చిన్నారులు వివిధ అంశాలలో ప్రదర్శనలతో భళారే.. బాలలు అనిపించేలా అదరగొట్టారు. మొదటిరోజు పోటీలలో భాగంగా జానపద నత్యం, దేశభక్తి గీతాలు, అభ్యుదయ గీతాలు, లఘు నాటికలు, శాస్త్రీయ నత్యం, ఏకపాత్రాభినయం, ఫ్యాన్సీ డ్రస్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించారు. అకడమిక్ అంశాలలో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన, సైన్స్ ఎగ్జిబిషన్, కథా రచన, కవితా రచన, మ్యాప్ వంటి పోటీలను నిర్వహించారు. కాగా శుక్రవారం సాంస్కృతిక అంశాలలో భాగంగా విచిత్ర వేషధారణలు, కోలాటం, రైమ్స్, నృత్యాలు, లఘు నాటికలు, గీతాలాపన, జానపద నృత్యాలను నిర్వహించనున్నారు. అకడమిక్ అంశాల్లో భాగంగా కథ, ఉపన్యాసం, స్వచ్ఛ తెలుగు, పద్యం భావం, క్విజ్, మట్టితో బొమ్మలు పోటీలుంటాయి. మధ్యాహ్నం మూడు గంటలకు బహుమతి ప్రదానోత్సవ సభ ఉంటుంది.
















ఘనంగా ప్రారంభమైన వివా వివిఐటి యువజనోత్సవాలు

ప్రజాశక్తి - తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో గురువారం వివా, వివిఐటి 2023-24 జాతీయస్థాయి యువజనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ జండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఎంపిక చేసిన అంశం 'భిన్నత్వంలో ఏకత్వం' ప్రతిభమించేలా 90 అంశాలలో పోటీలలో వివిధ కాలేజీల నుండి దాదాపు 4500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తొలి రోజు కార్యక్రమాల ముగింపులో కేహెచ్ఐటి చైర్మన్ కె.మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ యువజనోత్సవాల్లో విద్యార్థులు త్సాహంగా విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు.



విట్ ఏపీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్వి కోటారెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడా, సాంస్కృతిక, సాంకేతిక విభాగాల్లో ప్రతిభను కనబరచాలన్నారు. చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ యువజనోత్సవాలు మూడు రోజులపాటు కొనసాగుతాయన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, సామర్థ్యాలను బహిర్గతం చేసేందుకు ఇలాంటి వేడుకలు దోహదం చేస్తాయన్నారు. తొలి రోజున విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్ కుమారస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

